# ఇండియన్ పాలిటీ

## ఇటీవలి కోర్టు తీర్పులు

**1.** దిల్లీ హైకోర్టు ఇటీవలి తీర్పు ప్రకారం దిల్లీ కేంద్ర పాలిత ప్రాంతానికి నిజమైన పాలనాధిపతి ఎవరు?

1) లెఫ్టినెంట్ గవర్నర్ 2) ముఖ్యమంత్రి

3) కేంద్ర హోంశాఖ మంత్రి 4) రాష్ట్రపతి

**2.** 2016 డిసెంబరు 31న నియమితులైన దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఎవరు?

1) నజీబ్ జంగ్ 2) కిరణ్ బేడీ 3) అనిల్ బైజాల్ 4) తేజేంద్ర ఖన్నా

**3.** కేంద్రపాలిత ప్రాంతమైన దిల్లీకి సంబంధించి కిందివాటిలో వాస్తవం/ వాస్తవాలు ఏవి?

1) మంత్రిమండలి తీసుకునే నిర్ణయాలను గవర్నరుకు తెలియజేయడం తప్పనిసరి.

2) ఇతర రాష్ట్రాల గవర్నర్లకు రాజ్యాంగ నిబంధనలకు లోబడి విచక్షణ పరిధి ఉంది. కానీ, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నరుకు అన్ని విషయాల్లో తన విచక్షణను వినియోగించే అధికారముంది.

3) మంత్రిమండలి నిర్ణయాలతో విభేదించే అధికారం లెఫ్టినెంట్ గవర్నరుకు ఎల్లవేళలా ఉంది.

4) పైవన్నీ సరైనవే

**4.** రాజ్యాంగంలోని ఏ భాగం కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనను తెలియజేస్తుంది?

1) 7వ 2) 8వ 3) 9వ 4) 6వ

**5.** కేంద్రపాలిత ప్రాంతాల పాలనాధిపతులను ఎవరు నియమిస్తారు?

1) ప్రధానమంత్రి 2) రాష్ట్రపతి

3) కేంద్ర హోంమంత్రి 4) కేంద్ర రక్షణమంత్రి

**6.** కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలన ఎవరి నియంత్రణలో ఉంటుంది?

1) ప్రధానమంత్రి 2) ముఖ్యమంత్రి 3) రాష్ట్రపతి 4) కేంద్ర హోంశాఖ

**7.** ఏ అధికరణ ప్రకారం రాష్ట్రపతి కేంద్రపాలిత ప్రాంతాల పాలనాధిపతులను నియమిస్తారు?

1) 239వ 2) 240వ 3) 241వ 4) 230వ

**8.** దిల్లీకి ప్రత్యేక శాసనసభ ఏర్పాటుకు సంబంధించిన రాజ్యాంగ అధికరణ ఏది?

1) 239 (ఎ) 2) 239 (ఎ) (ఎ) 3) 239 (ఎ) (బి) 4) 240

**9.** ఏ అధికరణ ప్రకారం పుదుచ్చేరికి ప్రత్యేక శాసనసభను ఏర్పాటు చేశారు?

1) 239 (ఎ) 2) 239 (ఎ) (ఎ) 3) 239 (ఎ) (బి) 4) 240

**10.** కేంద్రపాలిత ప్రాంతమైన దిల్లీకి ముఖ్యమంత్రిని ఎవరు నియమిస్తారు?

1) ప్రధానమంత్రి 2) రాష్ట్రపతి 3) లెఫ్టినెంట్ గవర్నర్ 4) హోం మంత్రిత్వశాఖ

**11.** ప్రత్యేక హైకోర్టును కలిగిన ఏకైక కేంద్రపాలిత ప్రాంతం ఏది?

1) దిల్లీ 2) చండీగఢ్ 3) పుదుచ్చేరి 4) లక్షద్వీప్

**12.** దిల్లీలో హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1961 2) 1962 3) 1964 4) 1966

**13.** న్యాయవాదుల సంఘం సదస్సు ఇటీవల ఎక్కడ జరిగింది?

1) బెంగళూరు 2) గోవా 3) హైదరాబాద్ 4) దిల్లీ

**14.** సుప్రీంకోర్టులో ఇటీవల కొత్తగా అయిదుగురు న్యాయమూర్తుల నియామకం జరిగింది. వీరితో కలిపి ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉన్న న్యాయమూర్తుల సంఖ్య ఎంత (ప్రధాన న్యాయమూర్తితో సహా)?

1) 28 2) 29 3) 30 4) 31

**15.** సుప్రీంకోర్టులో ఉండాల్సిన న్యాయమూర్తుల సంఖ్య ఎంత (ప్రధాన న్యాయమూర్తితో సహా)?

1) 28 2) 29 3) 30 4) 31

**16.** సుప్రీంకోర్టు న్యాయమూర్తులను ఎవరు నియమిస్తారు?

1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి 3) ప్రధాన న్యాయమూర్తి 4) ఉపరాష్ట్రపతి

**17.** కిందివారిలో ఇటీవల మరణించిన భారత మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు?

1) జస్టిస్ ఆల్తమస్ కబీర్ 2) జస్టిస్ ఎస్.ఆర్. దాస్

3) జస్టిస్ బి.పి. సిన్హా 4) జస్టిస్ జె.సి. షా

**18.** కిందివారిలో ఇటీవల కోర్టుధిక్కార నోటీసును ఎదుర్కొన్న న్యాయమూర్తి ఎవరు?

1) జస్టిస్ కర్ణన్ 2) జస్టిస్ సౌమిత్రా సేన్ 3) జస్టిస్ దినకరన్ 4) జస్టిస్ రామస్వామి

**19.** 'Judicial Reforms: Recent Global Trends' గ్రంథాన్ని రచించినవారు ఎవరు?

1) దల్వీర్ భండారీ 2) జస్టిస్ కర్ణన్ 3) అరవింద్ కేజ్రీవాల్ 4) జస్టిస్ ఆల్తమస్ కబీర్

**20.** సుప్రీంకోర్టు ఇటీవల వెలువరించిన తీర్పు ప్రకారం....

1) రాజకీయ నాయకులు కులం పేరుతో ఓట్లు అడగవచ్చు.

2) రాజకీయ నాయకులు మతం పేరుతో ఓట్లు అడగవచ్చు.

3) రాజకీయ నాయకులు కులం, మతం పేర్లతో ఓట్లు అడగవచ్చు.

4) రాజకీయ నాయకులు కులం, మతం పేర్లతో ఓట్లు అడగరాదు.

**21.** ఏ ప్రభుత్వం (రాష్ట్రం) జారీ చేసిన అత్యవసర ఆదేశాలు (ఆర్డినెన్స్) రాజ్యాంగ విరుద్ధమని ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది?

1) బిహార్ 2) పశ్చిమ్ బంగ 3) ఉత్తర్ ప్రదేశ్ 4) దిల్లీ

**22.** ఏ అధికరణ ప్రకారం రాష్ట్రపతి ఆర్డినెన్సులను జారీ చేస్తారు?

1) 111వ 2) 123వ 3) 103వ 4) 108వ

**23.** ఏ అధికరణ ప్రకారం గవర్నర్ ఆర్డినెన్సులను జారీ చేస్తారు?

1) 123వ 2) 213వ 3) 200వ 4) 203వ

**24.** రాష్ట్రపతి జారీచేసే ఆర్డినెన్సులకు సంబంధించి కిందివాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.

ఎ) పార్లమెంటు ఉభయసభల సమావేశంలో రాష్ట్రపతి ఆర్డినెన్సులను జారీ చేస్తారు.

బి) ప్రధానమంత్రి, మంత్రిమండలి సలహా మేరకే రాష్ట్రపతి ఆర్డినెన్సులను జారీ చేస్తారు.

సి) రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సును పార్లమెంటు తిరిగి సమావేశం అయిన ఆరు వారాల్లోగా ఆమోదించాలి.

డి) ఆర్డినెన్సుకు కనిష్ఠ కాలపరిమితి లేదు. రాష్ట్రపతి ఎప్పుడైనా రద్దు చేయవచ్చు.

1) ఎ, బి మాత్రమే 2) ఎ, సి మాత్రమే 3) బి, సి మాత్రమే 4) అన్నీ సరైనవే

**25.** దేశంలోని అన్ని థియేటర్లలో సినిమా ప్రారంభానికి ముందు జాతీయ గీతాన్ని వినిపించాలని ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఏ రోజున జాతీయ గీతాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది?

1) 1950, జనవరి 24 2) 1950, జనవరి 22 3) 1950, జనవరి 26 4) 1949, నవంబరు 26

**26.** కిందివాటిలో ఏ హైకోర్టు పేరును మార్చడానికి ఇటీవల అనుమతి లభించింది?

1) బాంబే 2) కోల్‌కతా 3) మద్రాసు 4) అన్నీ

**27.** 2016 ఏప్రిల్ 16న న్యాయమూర్తుల సమావేశం ఎక్కడ జరిగింది?

1) భోపాల్ 2) హైదరాబాద్ 3) బెంగళూరు 4) అమరావతి

**28.** భోపాల్‌లో జరిగిన న్యాయమూర్తుల సమావేశంలో 39(ఎ) నిబంధన చర్చకు వచ్చింది. ఈ నిబంధన ప్రకారం....

1) ప్రజలందరికీ ఉమ్మడి పౌరస్మృతిని కల్పించాలి.

2) కార్యనిర్వాహక శాఖ నుంచి న్యాయశాఖను వేరుచేయాలి.

3) న్యాయస్థానం క్రియాశీలంగా వ్యవహరించాలి.

4) ఉచిత న్యాయ సహాయం అందించాలి.

**29.** భోపాల్‌లో జరిగిన న్యాయమూర్తుల సమావేశంలో 'న్యాయస్థానాల క్రియాశీలత' (Judicial Activism) అనే అంశం చర్చకు వచ్చింది. ఈ అంశానికి భారతదేశంలో ఏ దశకంలో విస్తృత ప్రాచుర్యం లభించింది?

1) 1990 2) 1980 3) 1970 4) 1960

**30.** న్యాయసేవల అథారిటీ చట్టాన్ని ఏ సంవత్సరంలో చేశారు?

1) 1985 2) 1986 3) 1987 4) 1988

**31.** భోపాల్‌లో జరిగిన న్యాయమూర్తుల సమావేశంలో సమన్యాయ పాలన (Rule of Law) అనే అంశం చర్చకు వచ్చింది. ఈ అంశాన్ని ప్రతిపాదించింది ఎవరు?

1) ఎ.వి. డైసీ 2) జస్టిస్ పి.ఎన్. భగవతి

3) జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ 4) ఎవరూ కాదు

**32.** ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి ఎవరు?

1) జస్టిస్ రమేష్ రంగనాథన్ 2) జస్టిస్ జాస్తి చలమేశ్వర్

3) జస్టిస్ రంగనాథ్ మిశ్రా 4) జస్టిస్ జగదీష్ ఖేహర్

**33.** హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఏ అధికరణ ప్రకారం నియమిస్తారు?

1) 214 2) 217 3) 216 4) 218

**34.** హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవీ విరమణ వయసు ఎంత?

1) 60 సంవత్సరాలు 2) 62 సంవత్సరాలు 3) 65 సంవత్సరాలు 4) 58 సంవత్సరాలు

**35.** జాతీయ గౌరవాన్ని కించపరిచే చర్యల నిరోధక చట్టం (ది ప్రివెన్షన్ ఆఫ్ ఇన్‌సల్ట్స్ టు నేషనల్ హానర్) ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

1) 1961 2) 1971 3) 1981 4) 1991

**36.** ఇటీవల వార్తల్లో వస్తున్న అధికరణ 44 ప్రకారం....

1) ఉచిత న్యాయ సహాయాన్ని అందించాలి. 2) ప్రజలందరికీ ఉమ్మడి పౌరస్మృతి కల్పించాలి.

3) అంతర్జాతీయ శాంతిని పరిరక్షించాలి. 4) పురాతన కట్టడాలను పరిరక్షించాలి.

**37.** కిందివాటిలో ఉమ్మడి పౌరస్మృతికి సంబంధించిన కేసు ఏది?

1) ఇందిరా సాహ్నీ Vs భారత ప్రభుత్వం 1992

2) మేనకాగాంధీ Vs భారత ప్రభుత్వం 1978

3) సంతోష్ కుమార్ Vs భారత ప్రభుత్వం 1995

4) సరళా ముద్గళ్ Vs భారత ప్రభుత్వం 1995

**38.** జాతీయ జ్యుడీషియల్ అకాడమీ ఎక్కడ ఉంది?

1) ఢిల్లీ 2) బెంగళూరు 3) లఖ్‌నవూ 4) భోపాల్

**39.** ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం 'ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతం' (National Capital Territory of Delhi) గా పిలుస్తున్నారు?

1) 69వ రాజ్యాంగ సవరణ చట్టం, 1991

2) 70వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992

3) 73వ రాజ్యాంగ సవరణ చట్టం, 1993

4) 65వ రాజ్యాంగ సవరణ చట్టం, 1990

**40.** ఢిల్లీ, పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంత శాసనసభ సభ్యులకు ఏ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల గణంలో భాగస్వామ్యం కల్పించారు?

1) 69వ రాజ్యాంగ సవరణ చట్టం, 1991

2) 70వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992

3) 61వ రాజ్యాంగ సవరణ చట్టం, 1988

4) 65వ రాజ్యాంగ సవరణ చట్టం, 1990

**41.** ఏ రాజ్యాంగ సవరణ చట్టం రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు; రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఉమ్మడి హైకోర్టును ఏర్పాటు చేసే అధికారాన్ని పార్లమెంట్‌కు కల్పిస్తుంది?

1) 7వ రాజ్యాంగ సవరణ చట్టం, 1956

2) 6వ రాజ్యాంగ సవరణ చట్టం, 1956

3) 5వ రాజ్యాంగ సవరణ చట్టం, 1955

4) 8వ రాజ్యాంగ సవరణ చట్టం, 1959

**42.** కింది ఏ కేసుల్లో ఆర్డినెన్స్‌లను జారీ చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది?

1) కోపర్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు (1970)

2) డి.సి. వాద్వా Vs బిహార్ కేసు (1987)

3) సంషేర్ Vs స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసు (1974)

4) పైవన్నీ

**43.** ఇటీవల వార్తలకెక్కిన శ్యామ్‌నారాయణ చౌక్సే Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు దేనికి సంబంధించింది?

1) ఆర్డినెన్సులకు సంబంధించింది.

2) రాజకీయ నాయకులు కులం, మతం పేర్లతో ఓట్లు అడగరాదు.

3) కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీ పాలనాధిపతికి సంబంధించింది.

4) జాతీయ గీతానికి సంబంధించింది.

**44.** కింది ఏ కేసులో ఆర్డినెన్సుల జారీ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు చెప్పింది?

1) శ్యామ్‌నారాయణ చౌక్సే Vs భారత ప్రభుత్వం

2) సరళా ముద్గళ్ Vs భారత ప్రభుత్వం

3) ఇందిరా సాహ్ని Vs భారత ప్రభుత్వం

4) కృష్ణకుమార్ సింగ్ Vs బిహార్ ప్రభుత్వం

## జవాబులు

1-1; 2-3; 3-4; 4-2; 5-2; 6-4; 7-1; 8-2; 9-1; 10-2; 11-1; 12-4; 13-1; 14-1; 15-4; 16-1; 17-1; 18-1; 19-1; 20-4; 21-1; 22-2; 23-2; 24-4; 25-1; 26-4; 27-1; 28-4; 29-3; 30-3; 31-1; 32-1; 33-3; 34-2; 35-2; 36-2; 37-4; 38-4; 39-1; 40-2; 41-1; 42-4; 43-4; 44-4.

**రచయిత: షేక్ పీర్‌సాహెబ్**

www.eenadupratibha.net